APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 10-01-2025 | సంపుటి : 15 | సంచిక : 179 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి

2లో



ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

2లో

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం




- బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- సత్వరం చట్టం అమలుకు చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవె-న్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి

మిగతా 2వ పేజీలో...

# తిప్పితిప్పి!

- నాలుగే ప్రశ్నలు నలభై సార్లు!
- ఏసీబీ అధికారుల విచారణ ఘట్టం
- ముగిసిన కేటీఆర్ ఎంక్వయిరీ
- పిలిచినప్పుడు రావాలంటూ హింట్
- రేవంత్ రాసిచ్చిన ప్రశ్నలేనన్న కేటీఆర్
- ఏసీబీ నోటీసుల మేరకే హాజరయ్యా..



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను ఏసీబీ సుదీర్ఘంగా విచారించింది. ఏసీబీ అధికారులు గురువారం ఉదయం నుంచి దాదాపు ఏడు గంటల పాటు విచారణ చేసారు. కేటీఆర్ బయటకు వస్తారా?అరెస్ట్ చేస్తారా? అనే సస్పెన్స్ కు తెర దించుతూ విచారణ పూర్తయిన త-రువాత కేటీఆర్ బయటకు వచ్చారు.ఏసీబీ అడిగిన సమాచారం ఇచ్చాననిఎ ప్పుడు పిలిచినా విచారణ కు వస్తానని కేటీఆర్ చెప్పారు. అర్థం లేని ప్రశ్నలతో ఏసీబీ విచారణ సాగుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రాసిన ప్రశ్నలనే ఏసీబీ అధికారులు అడిగారు. ఫార్ములా ఈ రేసు కేసు లో ఏసీబీ కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించింది. ఈ ఉదయం నుంచి ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారణ చేసిన ఏసీబీ అధికారులు కేటీఆర్ మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని చెప్పినట్లు సమాచారం. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అవినీతి చేసినట్లు ఆధారాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే అధికారులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు కేటీఆర్ ను విచారణ చేసినట్లు తెలుస్తోంది. కాగా, రేవంత్ రాసిన ప్రశ్నలనే ఏసీబీ అధికారులు నలభై రకాలు గా అడిగారని ఒక్కటి కూడా కొత్త ప్రశ్న లేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. పైసలు ఇక్కడి నుంచి పంపామని అక్కడ నుంచి తిరిగి వచ్చాయని

మిగతా 2వ పేజీలో...




2లో

## 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

### అనుమతించిన ఎసిబి కోర్టు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే.




## ఎన్నారైలు!

### ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు.

2లో

# కేసీఆర్ రీఎంట్రీకి ముహూర్తం అప్పుడేనా?

- రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలకు రూట్ మ్యాప్ రెడీ
- అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత బయటకు రాని కేసీఆర్
- గత కొంతకాలంగా ఫామ్‌హౌస్‌కే పరిమితమయిన కేసీఆర్
- సంక్రాంతి తర్వాత కేసీఆర్ బయటకు వస్తారనే ప్రచారం
- కేసీఆర్‌ను బయటకు రావాల్సిందేనని పార్టీ నేతలు ఒత్తిడి



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
గులాబీ బాస్ రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్ అయ్యిందా? ఫామ్ హౌజ్ వీడే సమయం ఆసన్నమైందా? సంక్రాంతి తర్వాత మాజీ సీఎం రంగంలోకి దిగబోతున్నారా? బీఆర్ఎస్ నేతలు మళ్లీ యాక్టీవ్ మోడ్‌లోకి వచ్చేసినట్టేనా తెలంగాణ పొలిటి కల్ స్క్రీన్‌పై కేసీఆర్ సెంట్రిక్ గా నడుస్తున్న చర్చ ఏంటి?

**కొంతకాలంగా ఫామ్‌హౌస్‌కే పరిమితం!**

కేసీఆర్ మూడు అక్షరాల ఈ పదం ఓ సంచలనం. అతడే ఓ సైన్యం. అతడే ఆ పార్టీకో నమ్మకం. అలాంటి దళపతి కొన్నాళ్లుగా ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని విమర్శలు చేసినా ఆయన మాత్రం మౌనం వీడలేదు. దీంతో క్యాడర్ డీలా పడిపోతోంది. ఒకప్పుడు బీఆర్ఎస్ పార్టీ ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తే దండుగా కదిలే వారు. కానీ ఇప్పుడు

మిగతా 2వ పేజీలో...

# తొక్కిసలాటపై ఏపీ సర్కారు సీరియస్

- ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు
- క్షతగాత్రులకు సిఎం చంద్రబాబు పరామర్శ
- ఘటన ఎలా జరిగిందో భక్తుల నుంచి ఆరా
- వైద్య సేవలపై అధికారులకు సూచన
- టోకెన్ల జారీ ప్రక్రియలో మార్పు చేస్తామని సూచన
- భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి
- క్షతగాత్రులకు వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని హామీ



**తిరుపతి- నీలగిరివార్త :**
తిరుపతి తొక్కిసలాటలో తాము తీవ్రంగా గాయపడ్డామని.. ఈ నేపథ్యంలో తనకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలంటూ సీఎం చంద్రబాబును క్షతగాత్రులు కోరారు. వారి కోరికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. తిరుపతిలో చోటు చేసుకొన్న తొక్కిసలాటలో గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రలను సీఎం చంద్రబాబు గురువారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తోపులాట ఎలా జరిగిందో.. భక్తులను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే గతానికి.. ఇప్పటికి ఉన్న తేడా ఏమిటని ఈ సందర్భంగా భక్తులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఎలా చేస్తే బాగుండేదని కూడా

మిగతా 2వ పేజీలో...




## మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

### బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం

సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

2లో




## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

2లో

# రాహుల్‌గాంధీ హ్యాపీనా..?

- తన పాలనతో రేవంత్‌రెడ్డి సంతోషపెట్టినట్టేనా?
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిని పీఏసీ సమావేశంలో వివరించిన సీఎం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం
- ఈ ప్రోగ్రెస్ రిపోర్టుతో రాహుల్‌గాంధీ సంతృప్తి చెందుతారా?లేదా?
- రాజకీయ పరిశీలకుల్లో ప్రస్తుతం చర్చనీయాంశం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన యేడాది పాలనలోప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను పీఏసీ సమావేశంలో వివరించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలపడం కోసం తెలంగాణఅసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశామన్న రేవంత్‌రెడ్డి. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. మన్మోహన్ ప్రధానిగాఉన్నప్పుడే తెలంగాణ ఏర్పాటు అయిందన్న రేవంత్‌రెడ్డి. పాతబస్తీలో కొత్త నిర్మించిన ఫ్లైఓవర్‌కి మన్మోహన్ సింగ్ పేరు పెట్టామని గుర్తుచేశారు. జనవరి 26 రైతు భరోసా ఇస్తున్నాం. రైతు కూలీలకు యేడాది 12 వేలు అందిస్తాం. కొత్త రేషన్ కార్డ్ లు ఇవ్వబోతున్నాం. యేడాది లో 55143 ఉద్యోగాలు ఇచ్చాం.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. యేడాది లో 54 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం.500 రూపాయల కే సిలిండర్ ఇస్తున్నామని పీఏసీ సమావేశంలో రేవంత్‌తెలిపారు. 200 యూనిట్లఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. ఇప్పటివరకు 4000కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. త్వరలోస్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నాం ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి అన్నారు. మరి ఈ ప్రోగ్రెస్ రిపోర్టుతో రాహుల్ గాంధీ సంతృప్తి చెందుతారో?లేదో? ఎదురు చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

### కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్



మిగతా 2వ పేజీలో...



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సల్స్ హతం

2లో

నీలగిరి వార్త






## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ

**భువనేశ్వర్- నీలగిరివార్త :** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

## మోహన్‌బాబుకు సుప్రీంలో ఊరట

**బెయిల్ విచారణ ముగిసేవరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం**



**హైదరాబాద్ - నీలగిరివార్త :** సినీనటుడు, దర్శక, నిర్మాత మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్ పై విచారణ జరుగుతోందని, ఆ విచారణ ముగిసేంతవరకు మోహన్‌బాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసుపై ముందస్తు బెయిల్ మంజూరుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై గురువారం జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు ఆయనను అరెస్టు చేయవద్దంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మోహన్ బాబు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జర్నలిస్ట్ పై దాడి కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ మెహన్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తన వయసు 78 ఏళ్లని, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని అందుచేత తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీం కోర్టు నుంచి తనకు సానుకూల తీర్పు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయన అనుకున్నట్టుగానే గురువారం విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.



## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

**ముగ్గురు నక్సల్స్ హతం**

**ఛత్తీస్‌గఢ్ - నీలగిరివార్త :** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## గర్ల్‌ఫ్రెండ్ కోసం గ్యాంగ్‌స్టర్ 12 కార్లతో స్టంట్

**వైరల్ అవుతున్న వీడియో**

**కాన్పూర్, నీలగిరివార్త :** గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డే సందర్భంగా.. యూపీలోని గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్.. బ్లాక్ కార్లతో స్టంట్ చేశాడు. 12 నలుపు రంగు కార్లతో అతను తన గర్ల్‌ఫ్రెండ్ బర్త్‌డేను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ కార్లకు బ్లాక్ ఫిల్మ్ వేసి, నెంబర్ ప్లేట్లు లేకుండా కాన్పూర్ సిటీలో హంగామా చేశాడు. అంతేకాదు సిటీలోని డీసీపీ ఆఫీసు వద్ద గట్టిగా హారన్లు కూడా మోగించాడు. గ్యాంగ్‌స్టర్ అజయ్ థాకూర్‌పై 30 క్రిమినల్ కేసులు ఉన్నాయి. నల్లరంగు కార్ల వీడియో వైరల్ కావడంతో అతన్ని అరెస్టు చేశారు. ఆదివారం తన గర్ల్‌ఫ్రెండ్‌ను కారులో ఎక్కించుకుని కాన్వాయ్‌ను తీసుకెళ్లాడు. ఆ కాన్వాయ్ కార్లను నిర్లక్ష్యంగా నడిపించారు. వాటితో స్టంట్స్ కూడా చేశారు. ఆ కార్లలో అక్రమ ఆయుధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాన్వాయ్‌లో ఏ ఒక్క కారుకు కూడా నెంబర్ ప్లేట్ లేదు. రెండింటికి మాత్రం సైరన్లు ఉన్నాయి. ఓ కారుకు ఉన్న జెండా స్పష్టంగా లేదు.పాదాచారులకు ఇబ్బంది కలిగే రీతిలో కాన్వాయ్‌లోని వాహనాలు దూసుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అయితే అజయ్ థాకూరే కార్ల స్టంట్‌కు చెందిన వీడియోను ఆన్‌లైన్‌లో పోస్టు చేశాడు. దీంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చా యి. మంగళవారం ఆ గ్యాంగ్‌స్టర్‌ను అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐ ఆర్‌లు నమోదు చేశారు. రిజిస్టర్ కాని వాహనాలతో స్టంట్ చేసినట్లు గుర్తిం చామని డీసీపీ ఆశిష్ శ్రీవాత్సవ తెలిపారు. ఆ కార్ల ఓనర్లను గుర్తించే పనిలో ఉన్నా మన్నారు. వాహనాల చట్టం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

# షేక్ ఫాతిమా విద్యాభివృద్ధికి "పూలే "ఆశయాలే ఆదర్శం : ఎస్ఐ చౌడయ్య





- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా " షేక్.ఫాతిమా " జయంతి వేడుకలు...
- ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వహణ....
- సభ అధ్యక్షులుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ " కృష్ణనాయక్ "....
- సొంత ఇంటినే పాఠశాలకు ఇచ్చిన త్యాగశ్రీలి " ఫాతిమా " : తెదేపా మాజీ సర్పంచ్ కంచర్ల
- మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు "ఫాతిమా" : సిపిఐ నేత చెన్నయ్య
- " షేక్ ఫాతిమా " సేవలు చిరస్మరణీయం : బిజెపి నేత శ్రీరాములు

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త :** సమాజంలో సగ భాగమైనమహిళల అభ్యున్నతికోసం, మహిళలందరూ చదువుకోవాలని పోరాటం చేసి,సమాజం లోని అసమానతులను అంతం చేయడానికి విశేషంగా కృషి చేసినమహా షేక్ ఫాతిమా "మహావాలు నేటి తరానికి ఆదర్శమంటూ ఎర్రగొండపాలెం పట్టణ ఎస్ఐ " చౌడయ్య " పేర్కొన్నారు.వివరాల్లోకెళ్తే గురువారం నాడు ఎర్రగొండ పాలెం పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ " షేక్ ఇస్మాయిల్ "ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు " షేక్ ఫాతిమా " 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ " కృష్ణ నాయక్ " బాధ్యత వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పట్టణ ఎస్ఐ " చౌడయ్య ",తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ "కంచర్ల సత్యనారాయణ గౌడ్ " లు పాల్గొన్నారు.ముందుగా షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్యఅతిథి పట్టణ ఎస్ఐ ' చౌడయ్య ' మాట్లాడుతూ షేక్ ఫాతిమా మహిళా ఉద్ధరణకు ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప సమాజ సేవకురాలనిఆయన కొనియాడారు. అనంతరం మరో ముఖ్య అతిథి 'కంచర్ల సత్యనారాయణ గౌడ్ ' మాట్లాడుతూ భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా సావిత్రిబాయి పూలే స్నేహితురాలిగా, మహాత్మ జ్యోతిరావు పూలే నడిపిన సామాజిక పరివర్తన ఉద్యమంలో చురుగ్గా పనిచేసిన మహా మానవీయురాలు ' షేక్ ఫాతిమా ' అంటూ ఆయన కొనియాడారు.తదుపరి ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ షేక్ ఫాతిమా బేగం కట్టుబాట్లు గల ముస్లిం సమాజం నుండి వచ్చిన మహిళగా,ముస్లిం మహిళలల్లో మణిపూస షేక్ ఫాతిమా బేగం అంటూ,నాటి ముస్లిం సమాజంలో హైందవ సమాజంలో వలే ఛాదసత్వం, మహిళల పై కఠినమైన ఆంక్షలు విధించేవారు.ఈ నేపథ్యంలోనే షేక్ ఫాతిమా బేగం ఆడపిల్లలకు చదువుకునే హక్కు కోసం,లింగ వివక్షత నిర్మూలన కోసం తన స్నేహితురాలు సావిత్రిబాయి పూలేతో కలిసి మహారాష్ట్రలో ఉద్యమాలు నడిపిన భారత దేశపు ప్రప్రథమ ముస్లిం మహిళ నాయకురాలు కూడా షేక్ ఫాతిమా బేగం అంటూ ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమానికి మండల ఎంఈఓ 2 మల్లునాయక్ ,బీసీ నాయకులు బంగ్లా సుబ్బయ్య, బి.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, సొసైటీ సభ్యులు షేక్ చోటు,షేక్ సత్తార్,షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

**సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫి శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్య మంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి పేర్కొన్నారు.

## తిప్పితిప్పి!

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నప్పుడు ఇక అవినీతి ఎక్కడని తాను ప్రశ్నించినట్లు కేటీఆర్ వెల్లడించారు.

**ఏసీబీ నోటీసుల మేరకే...**

ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ ప్రమేయం పై కొంత కాలంగా చర్చ సాగుతోంది. ఈ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి వచ్చిన సమయం నుంచి ఏసీబీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన వెంటనే కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేసారు.న్యాయస్థానం అరెస్ట్ చేయవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా క్వాష్ పిటీషన్ ను కొట్టివేసింది. దీంతో,కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు అక్కడ ఇంకా కేసు విచారణ కు రాలేదు.ఈ సమయంలోనే ఏసీబీ నోటీసుల మేరకు కేటీఆర్ ఈ రోజు విచారణకు హాజరయ్యారు.

**మరోసారి విచారణ !**

కేటీఆర్ ప్రమేయం పైన ఏసీబీ అధికారులు సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ అనుమతి లేకుండా నిధుల విడుదల గురించే ఎక్కువగా ప్రశ్నించినట్లు సమాచారం. అయితే, కేటీఆర్ తాను హైదరాబాద్ బ్రాండ్ ప్రమోషన కోసం మాత్రమే నిర్ణయం తీసుకున్నానని నిధుల విడుదలలో విధి విధానాలు హెచ్ఎండీఏ చూసుకోవాల్సి ఉంటుందని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, తాను ఎలాంటి అవినీతికి పాల్పడ లేదని కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. కాగా, ఈ రోజు విచారణలో కేటీఆర్ సమాచారంతో మరోసారి విచారణకు రావాలంటూ ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.

# కేసీఆర్ రీఎంట్రీకి ముహూర్తం అప్పుడేనా?

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ వాయిస్ వినిపించకపోవడంతో సీన్ రివర్స్ అయ్యింది.పార్టీ కార్యక్రమాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి.

**అసెంబ్లీ ఎన్నికల తర్వాత బయటకు రాని కేసీఆర్**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పెద్దగా బయటకు వచ్చింది లేదు. మైక్ పట్టింది లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కాలి తుంటికి గాయం కావడంతో రెస్ట్ తీసుకున్నారు కేసీఆర్. గాయం నుంచి పూర్తిగా కోలుకోక ముందే కృష్ణా జలాల్లో అన్యాయం జరుగుతుందంటూ నల్లగొండలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఆ తర్వాత మళ్లీ పార్లమెంట్ ఎన్నికలప్రచారంలో బిజీగా గడిపారు. అసెంబ్లీబడ్జెట్ సమావేశాల సందర్భంగా ఓ రోజు సభకు హాజరయ్యారు. వివిధ జిల్లాలనుంచి వచ్చిన క్యాడర్, లీడర్లతోఅప్పుడప్పుడు ఫాంహౌస్‌లో పిచ్చాపాటి సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ తర్వాత సైలెంట్ అయిపోయారు కేసీఆర్. ఎవరైనా ముఖ్యనేతలు కలవాలన్నా అక్కడికే పిలిపించుకుని మాట్లాడుతున్నారు తప్ప కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌజ్ గేటు దాటింది లేదు.



సంక్రాంతి తర్వాత బయటకు వస్తారనే ప్రచారం

కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ ఆరోపణలు చేసినా బీఆర్ఎస్ నేతల చుట్టూ కేసుల ఉచ్చు బిగుస్తున్నా కేసీఆర్ సైలెంట్‌గానే ఉన్నారు. కాంగ్రెస్ సర్కార్ పాలనకు ఏడాది పూర్తయ్యాక అధినేత రంగంలోకి దిగుతారని ఇన్నాళ్లు నేతలు చెప్పుకుంటూ వచ్చారు. డిసెంబర్ 7నాటికి రేవంత్ సర్కార్‌కి ఏడాది గడిచిపోయింది. కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌజ్ విడిచి రాకపోవడంతో పార్టీ నేతలు, క్యాడర్ పూర్తిగా డైలమాలో పడిపోయారు. ఐతే సంక్రాంతి తర్వాత కేసీఆర్ బయటకు వస్తారనే విశయం మళ్ళీ ప్రాధాన్యత సంతరించుకొంది.

**కేసీఆర్ రాక కోసం...**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ ఫార్ములా ఈ కార్ రేస్ కేసు బిగుస్తుండడంతో గులాబీ బాస్ అలర్ట్ అయ్యారని తెలుస్తోంది. తానురంగంలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారని పార్టీలో ఇన్నర్ టాక్ బలంగా వినిపిస్తోంది కేసీఆర్ రాక కోసం పార్టీకార్యకర్తలు అభిమానులైనప్రజానీకం వేయికళ్లతో ఎదురు చూస్తున్నట్లు పార్టీనేతలు తీవ్రస్థాయి వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది కాలం పూర్తయ్యింది.ఇకయాక్టివ్ కావాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ అనుకుంటునారట. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో విఫలమైందని భావిస్తున్న కేసీఆర్ ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు ప్లాన్ చేస్తున్నారనే టాక్! బిగ్ సౌండ్! చేస్తోంది. అనుకోని పరిస్థితుల్లో ఈ-కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే పార్టీ నీరుగారిపోకుండా తాను నేతలకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పాల్సిన అవసరం ఉందని కేసీఆర్ ఫిక్స్ అయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## తొక్కిసలాటపై ఏపీ సర్కారు సీరియస్

మొదటిపేజీ తరువాయి..



ఆరా తీసారు. దీంతో ప్రస్తుత విధానం తప్పని, కొండపైన క్యూలన్లలో ఉంటేనే మేలని పలువురు సూచించారు. అదే విధంగా ఈ ఘటన గల కారణాలపై భక్తుల నుంచి ఆయన మరింత సమాచారాన్ని సేకరించారు. తిరుపతిలో తాము ఉన్న ప్రదేశంలో కనీసం లైట్లు కూడా లేవని ఈ సందర్భంగా సీఎం దృష్టికి భక్తులు తీసుకు వెళ్లారు. గేట్ తీయ్యడంతో ఒక్క సారిగా భక్తులు లోపలికి చొచ్చుకు రావడంతోనే తోపులాట జరిగిందంటూ సీఎంకు భక్తులు వివరించారు. శ్రీవారి దర్శనానికి ఎలాంటి సిస్టం పెడితే బాగుంటుంది అనే విషయాలను భక్తులను ఆయన అడిగి.. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అయితే.. తమకు స్వామి వారి దర్శనం కల్పించాలని ఈ సందర్భంగా పలువురు భక్తులు.. సీఎం చంద్రబాబుని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులందరికీ వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి.. భక్తులందరికి ఆమోద్య యోగ్యంగా వుండే విధానాన్ని ప్రవేశ పెడతామని భక్తులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జనవరి 10వ తేదీన ముక్కోటి ఏక దశి. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీవారి ఆలయంతోపాటు దేశంలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ క్రమంలో తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ టోకెన్లు తీసుకొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుపతి చేరుకున్నారు. ఆ క్రమంలో బుధవారం తిరుపతిలో తొక్కిసలాట చోటు చేసుకుంది.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

మొదటిపేజీ తరువాయి..

వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.





## 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

**అనుమతించిన ఎసిబి కోర్టు**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.



## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరపున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

## జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి



**అమరావతి,నీలగిరివార్త :** వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈనెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో పర్యటించనున్నారు. అక్రమా స్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. తాజాగా మూడోసారి సీబీఐకి అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కుటుంబసమేతంగా విదేశాలకు వెళ్లేందుకు న్యాయస్థానం అంగీకారం వ్యక్తం చేసింది.



## భూభారతి చట్టం

మొదటిపేజీ తరువాయి..

త్రమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం 10-1-2025





# డిగ్రీ కళాశాల కోసం స్థలంను పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 9.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలన్ని గురువారం మారకాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పరి శీలించారు. మండల కేంద్రమైన పెద్దోర్నాల్లో ఉన్న మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నివేది కను ప్రకాశం జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు. జిల్లా మార్కెట్ యార్డ్ ఏ. డి. ఉపేంద్ర కుమార్, పెద్ద దోర్నాల తాసిల్దార్ శాంతి. ఆర్ ఐ, వీఆర్వోలు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# నేడే గిజనులతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతి కార్యక్రమం ఏర్పాట్లును పరిశీలించిన ఎరిక్సన్ బాబు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 9.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, నేడే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవి కుమార్, దోర్నాల మండలంలోని మోట్ల మల్లికార్జునపురంలో గిరిజన గూడెంలో, గిరిజనులతో ఏర్పాటు చేసిన మాటామంతి కార్యక్రమం కొరకు స్థలను గురువారం ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరి క్షన్ బాబు పరిశీలించారు. మరియు దోర్నాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ప్రారంభోత్సవం చేయనున్న గోకులం షెడ్లను పరిశీలించారు. అనంతరము ఎరిక్సన్, బాబు మోట్ల మల్లికార్జునపురంలో వెలసిన సిద్ధ మల్లికార్జున స్వామిని,భ్రమరాంబను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ ఎవవ.మల్లికార్జున్ రెడ్డి, టి ఎన్ టి యు సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బట్టు. సుధాకర్ రెడ్డి, ముస్లిం, మైనార్టీ నాయకులు షేక్ మాబు, వి. కాశయ్య( లాయర్)., దొడ్డ. శేషాద్రి, చంటి, ( వెంకటేశ్వర్లు ), డి.సుబ్బారెడ్డి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కేతి. వెంకట మురళీ. మండల బిజెపి అధ్యక్షుడు సూరవరం. గండి వీరారెడ్డి. కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిని 245 కోట్ల రూపాయలతో శర వేగముతో పనులు జరుగుతున్నాయి

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు: తంగిరాల అశోక రెడ్డి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 9.

విశాఖపట్నంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ దోర్నాలు కుంట జాతీయ రహదారిని245 కోట్ల వ్యాయముతో నిర్మించ తలపెట్టినందుకు, పెద్దదోర్నాల మండలం ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ యువజన విభాగం కోస్తాంధ్ర జోనల్ ఇన్చార్జి తంగిరాల అశోక్ రెడ్డి మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ హైవేకి సంబంధించి ఇప్పటికే శరవేగముగా పనులు జరుగుతున్నాయి. దేశ అభివృద్ధి తోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కూడా అత్యధిక ప్రాధనత ఇచ్చి రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పూర్తి సహకారాన్ని అందజేస్తానని విశాఖపట్నంలో జరిగిన సభలో ప్రధానమంత్రి మోడీ చెప్ప డంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషిస్తున్నారు అని తంగిరాల. అశోక్ రెడ్డి అన్నారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని మరొకసారి విశాఖపట్నంలో జరిగిన యావత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు తెలియజేయడము సంతోషకరమైన విషయమని భార తీయ జనతా పార్టీ యువజన విభాగం కోస్తాంధ్ర జోనల్ ఇన్చార్జి తంగిరాల. అశోక్ రెడ్డి తెలిపారు.

# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్‌ను సత్కరించిన సిపి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం క్యాంప్ కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## స్వయం సహాయక అన్ సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

## త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:





స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.

దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 44 ఎకరాలు రెండు ప్రాంతాల్లో గుర్తించామని, మిగతా భూములు ఈ నెల 20 లోగా గుర్తిస్తామని తెలిపారు. వీడియో అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 150 ఎకరాలు మిగిలిన 22 మండలాల్లో భూములు సబ్ స్టేషన్ దగ్గర్లో గుర్తించాలని సూచించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్, విద్యుత్ శాఖ ఏఈ లు, ఏపిఎం లు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. అటవీ, దేవాదాయ, ఇరిగేషన్, తదితర ప్రభుత్వ భూములు సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల దూరంలో కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, తదితరులు, కామారెడ్డి జిల్లా అటవీ అధికారిణి నిఖిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్.ఈ. ఎన్.శ్రావణ్ కుమార్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాణ రూపాదేవికు న్యాయం కావాలి

## ప్రజా సంఘాల నాయకుల డిమాండ్





ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (9 జనవరి)

ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూ ఉష టిఫిన్ సెంటర్ ముందు బాణ రూపా దేవి నాకు, నా ముగ్గురు కుమార్తెలకు న్యాయం కావాలని ప్రజా సంఘాల నాయకులతో కలసి ధర్నాకు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. నరసన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి అనీఫ్, జయన్న లు మాట్లాడుతూ న్యూ ఉష టిఫిన్ సెంటర్ యజమాని శ్రీరాములు ఇద్దరు కుమారులపైన ఇన్సూరెన్స్ చేయడం జరిగింది, అందులో చిన్న కుమారుడుపై 20లక్షలు ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని వాటిని అప్పులు ఎక్కువగా ఉన్నాయని చొప్పి డబ్బులు వాడుకొని అప్పులు కట్టడం జరిగిందని ఆమెకు మోసం చేశాడని, అలాగే తండ్రి ఆస్తులను కూడా ఆయనే అనుభవిస్తున్నాడని, అందుకే ఆమె కూతుర్లకు కచ్చితంగా న్యాయం చేయాలని ఉద్దేశంతో రూపా దేవికు, ముగ్గురు కూతుర్లు ధర్నా నిర్వహించడం జరిగిందని, రూపా దేవి కు ముగ్గురు కూతుర్ల పేర్లు పైన డిపాజిట్లు కచ్చితంగా చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మోసపూరిత మాటలతో నెలలు గడుస్తున్నాయని ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలనాయకులు,కుటుంబసభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# హెవీ వెహికల్ డ్రైవర్లు వాహనాలను అప్రమత్తంగా నడపాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ నడపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ జీఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉరుకుంద ఆలయంలో అయ్యప్ప మాల దీక్ష విరమణ

## మండలం రోజులుగా అయ్యప్ప స్వామి మాలధారణ ప్రత్యేకంగా వస్త్ర ఆహార నియమాలు పాటిస్తున్న అయ్యప్ప భక్తులు

## ఇరుముడి కట్టిన అయ్యప్ప భక్తులు

## ఈరోజు ఉరుకుంద దేవాలయంలో అయ్యప్ప భక్తుల మాల దీక్ష విరమణ





కౌతాళం నీలిగిరి వార్త (9 జనవరి)

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఉరుకుందు ఈరన్న ఆలయం కౌతాళం మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో అయ్యప్ప స్వామి భక్తులు మండలం ( 41 రోజుల ) క్రితం అయ్యప్ప మాల దీక్షను ప్రారంభించారు. దీక్ష ప్రారంభించిన రోజునుండి ఎంతో నియమనిష్ఠలతో ప్రత్యేక వస్త్రాలతో ప్రత్యేక ఆహార నియమాలను పాటిస్తూ భజనలతో అయ్యప్పను కొలుస్తారు. ఉదయాన్నే చన్నీటితో స్నానం చేస్తూ ప్రత్యేకంగా ఆహారాన్ని తయారు చేసుకుని వీరు భుజిస్తారు. చివరి రోజైనా జనవరి 12 గురువారం రోజున 41 రోజుల దీక్షలు ముగిశాయి. కౌతాళం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న దేవాలయంలో అయ్యప్ప మాలల దీక్షలు ధరించిన అయ్యప్ప భక్తులు ఇరుముడి మాలల విరమణ కార్యక్రమాన్ని పూజారుల మధ్య భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయం ప్రాంగణం మొత్తం మణికంఠ పాటలతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామస్మరణతో మార్మోగిపోయింది. దీనిని తిలకించడానికి స్త్రీలు భక్తులు పిల్లలు వచ్చారు. దేవాలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారి మరియు గాజుల మణికంఠ,గాజుల గోవిందప్ప, కేశవ, పిన్ కళ్యాణ్ రామ్, ఫోటో గ్రాఫర్ శ్రీరామ్ పాల్గొనడం జరిగింది.

# పేరం నవీన్ ప్రపంచ రికార్డ్.

## జానపద గేయాలు ప్రపంచ రికార్డు

ముదిగొండ నీలగిరి వార్త జనవరి 9.



ఖమ్మం జిల్లా స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో జరిగిన జయహెూ జానపదం అను కార్యక్రమంలో 6 గంటల్లో 100 పాటలు పాడి బాణాపురంకు చెందిన పేరం నవీన్ అనే గాయకుడు 2 ప్రపంచ రికార్డులు జీనియస్ బుక్ %ఉ% వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు.... జానపద పల్లె వాతావరణం 6 గంటలు తన ఆట పాటలతో సందడి చేసిన యువ గాయకుడు నవీన్ కి ఈ అవార్డులు ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్ అందజేశారు ఈ కార్యక్రమంలో జీవన్ లాల్, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్, బండి రమేష్ , మాచర్ల నవీన్, డైరెక్టర్ బన్నీ యశ్వంత్, మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ పి ఎస్ వాసు, ఆర్గనైజర్ నాగసాయి , చట్టు గోపీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గడప గడపకు కాంగ్రెస్ నాయకులు

**మాజీ మున్సిపల్ చైర్మన్ కురుమల సత్యం**





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం లోని సాతెల్లి, మత్తామాల,మల్కాపూర్,అల్మాజిపూర్, రుద్రారం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు కో ఆర్డినేషన్ సభ్యులు గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమా పథకాలు అదేవిధంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు.జనవరి 26 నుండి అర్హులైన లబ్ధిదారులకు రైతు భరోసా,రైతు కూలీలకు ఇచ్చే 12వేల రూపాయలు, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేలు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ వైస్ చైర్మన్ పద్మా రావ్,రుద్రారం సర్పంచ్ సత్తయ్య, అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు,సాతెల్లి సర్పంచ్ సంగమేశ్వర్, మల్లయ్య పల్లి సర్పంచ్ ఎల్లయ్య, సాతెల్లి గ్రామ అధ్యక్షుడు నాగరాజు, రుద్రారం గ్రామ అధ్యక్షుడు రుక్మ రెడ్డి, అల్మాజిపూర్ గ్రామ అధ్యక్షుడు హన్మంతు,మల్కాపూర్ గ్రామ అధ్యక్షుడు కటికెల శ్రీను, మత్తా మాల గ్రామ అధ్యక్షుడు సాల్మన్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు..

## త్రిలింగేశ్వర ఆలయానికి కోటి రూపాయలు నిధుల విడుదల చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ కృషితో తాండూర్ గ్రామ శ్రీ త్రిలింగ రామేశ్వర్ స్వామి ఆలయ అభివృద్ధి కొరకు కోటి రూపాయల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ. ఈరోజు త్రిలింగేశ్వర ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నియోజకవర్గం లోని పలువురు నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తపరచడం జరిగింది.

## చైనా మాంజా వాడకం నిషేధం నిబంధనలు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చర్యలు: ఎస్ఐ మహేష్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



చైనా మాంజా పతంగులకు వాడి పడేయడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది.రాబోయే సంక్రాంతి సందర్భంగా చిన్నపిల్లలు,పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఎస్సై మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలములో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100కి గాని పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## పల్లె ప్రకృతిపై అంగన్వాడి చిన్నారులకు విహార యాత్ర



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి(దేవదాస్)

బోయినీపల్లి మండలం విలాసాగర్ లోని 5 అంగన్వాడి సెంటర్ లోని పిల్లలను పల్లె ప్రకృతి పై అవగాహన కల్పించడంతో మరియు ఫ్రెండ్స్ తో ఎంజాయ్మెంట్ అనేది గుర్తుండేలా పిల్లలకు ఎలగందుల ఖిల్లా ప్రదేశానికి అంగన్వాడి చిన్నారులను తీసుకువెళ్లి అక్కడ ప్రదేశాలను చూపిస్తూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ లక్ష్మి రాజేశ్వరి వజ్ర కవిత ఆయాలు రేణుక కనకమ్మ అనిత లత కావ్య పాల్గొని చిన్న పిల్లల్ని చాలా జాగ్రత్తగా తీసుకువెళ్లి మళ్లీ వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది ఇందుకు తల్లిదండ్రులు సహకారంతోనే తీసుకెళ్లడం జరిగిందని అంగన్వాడి టీచర్లు తెలిపారు.

# నిరుపేద కుటుంబాలకు సేవచేయడమే పొన్నం యువసేన లక్ష్యం

**మృత్యు కుటుంబాలకు చేయూత**

**ప్రతి నిరుపేద కుటుంబాని ఆదుకోవడమే లక్ష్యం**

**పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్**

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 09





ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలో ఇటీవలే మరణించినటువంటి తూముల సాయి ,ఆరేపల్లి ఐలమ్మ , పంజాల బుచ్చన్న చిత్రపటాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ అనంతరం మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగినదని తెలిపారు ఈ సందర్భంగా పోన్నం యువసేన వ్యవస్థాపకులు రమేష్ మాట్లాడుతూ చనిపోయినటువంటి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అన్నారు మండలంలో ఏ నిరుపేద కుటుంబంలోన ఆపద అవసరం సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళల పొన్నం యువసేన అందుబాటులో ఉంటుందని బాధలు కష్టాలు అనుభవించినా నిరుపేద కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చిన వాడను కాబట్టే నిరుపేద కుటుంబాల బాధలు కష్టాలకు అనుగుణంగా సేవ చేయాలనే లక్ష్యంతో పొన్నం యువసేన అన్న పేరుతో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నానని అలాగే ముక్కోటి దేవతల ఆశీర్వాదంతో ఉడుత భక్తి సహాయంగా ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటానని తెలిపారు అనంతరం మూడు మృత్యు కుటుంబ సభ్యుల యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముష్క శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్లు ఆరేపల్లి సమ్మయ్య ఆరెపల్లి రాములు మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి సమ్మయ్య పెండ్యాల శామ్యూల్ రాధా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల కృష్ణాకర్ ఆరేపల్లి ఎల్లయ్య కింసారపు సంపత్ పెండ్యాల బిక్షపతి పెండ్యాల స్వామి హుస్సేన్ యూత్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పంజాల అభిలాష్ ఆరెపల్లి రాజు పంజాల అజయ్ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల చటారి పంజాల స్వామి కనకయ్య రమేష్ శ్రీను సుదర్శన్ నాయకులు వేముల కృష్ణమూర్తి పెండ్యాల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రజాహిత కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి



**డబ్ల్యూజేఐ, రెడ్ క్రాస్, మెడ్ కవర్ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం**

**ఈసీజీ, 2డిఎకో తో సహా పలు వైద్య పరీక్షలు**

**పరీక్షల అనంతరం ఉచిత మందుల పంపిణీ**

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

జనవరి,=91హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తాపూర్ గ్రామంలో గురువారం రోజున డబ్ల్యూజేఐ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ,మెడ్ కవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సదుపాయాన్ని, మందులను పంపిణీ చేయడం చాలా విశేషం అన్నారు.జర్నలిస్టులు గ్రామీణ ప్రజలతో మమేకం కావడానికి, ఇలాంటి కార్యక్రమాలు ఉప యోగపడతాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సైబర్ నేరాలు, వ్యవసాయ రంగంలో మెలకువలపై గ్రామీణుల్లో చైతన్యం కలిగించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు జర్నలిస్టులు ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు.

**వైద్య శిబిరానికి విశేష స్పందన...**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ముస్తఫాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ శిబిరానికి హాజరైన రోగులకు మందులు చేయడం వైద్య శిబిరానికి భోజన సదుపాయం కల్పించిన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తరపున ప్రత్యేకంగా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భీమదేవరపల్లి మండల డబ్ల్యూజేఐ అధ్యక్షుడు కోట్రాజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి అనేక సామాజిక కార్యక్రమాలు ఇక ముందు కూడా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వర్తిస్తామని తెలిపారు. సామాజిక కార్యక్రమాల నిర్వహణలో తమ సంఘం చురుకుగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు అరకాల అజయ్ కుమార్, ప్రధాన కార్య దర్శి ఉప్పుల సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు గౌడ చంద్రబాబు సట్ల వెంకటేష్, గొర్రె కుమారస్వామి, బొల్లంపల్లి శ్రీనివాసమాడుగుల సంపత్, బొల్లంపల్లి చరణ్ రాజ్, రోంటాల అజయ్ కుమార్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని అల్మాజి పూర్ గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబం సాతెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సాతెల్లి కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. రేకుల షెడ్డులో ఉంటున్న నిరుపేద కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందాచేశారు.కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు..

అదే గ్రామానికి చెందిన మహేశ్వరం చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వారి కుటుంబానికిమనోధైర్యాన్నికల్పించారు . ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావ్,అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు, అల్మాజిపూర్ పూర్ గ్రామస్తులు కోర్న సాయిలు,హన్మంతు, చిరంజీవి, పెంటయ్య, పాశం భూమా రెడ్డి, తుమ్మ బాలకిష్టయ్య, కోర్న లాక్షినారాయణ తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో మామిడిపల్లిలో మాఘ అమావాస్య జాతర నిర్వహించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**పారిశుధ్య నిర్వహణ ను అత్యంత ప్రాధాన్యతగా భావించాలి**

**కళ్యాణ వేదిక నిర్మాణానికి ప్రణాళికలు**

**మాఘ అమావాస్య జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కొనరావుపేట మండలం మామిడిపల్లి లో మాఘా అమావాస్య జాతరకు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మామిడిపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్త దేవాలయం శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నందు మాఘ అమావాస్య జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు జనవరి 29 రోజున మాఘ అమావాస్య జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మాఘ అమావాస్య జాతర ఆధ్యాత్మికంగా దైవికంగా నిబంధనలు పాటిస్తూ ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు జాతర ఉత్సవాలకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు జాతరకు వచ్చే భక్తులకు నీడ త్రాగునీటి సరఫరా పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా చలువ పందిళ్ళు వేయాలని తెలిపారు ఆలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధాంతం చేయాలని అధికారులను ఆదేశించారు అలాగె 50 వేల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో వెంటనే కాంట్రాక్టు రద్దుచేసి నూతనంగా టెండర్లకు పిలవాలని తెలిపారు ఇప్పటికే వేములవాడ రాజన్నఆలయ అభివృద్ధి పలు పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు మా ప్రాంతాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని పేర్కొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లోని మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ . మరియు ఆర్డిఓ మన్నె ప్రభాకర్ ఎమ్మార్వో మహేందర్. మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ అధ్యక్షునికి ఘనంగా సన్మానం చేసిన మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లు

**వలపిశెట్టి లక్ష్మీరాజ్యం, దోమకొండ శ్రీనివాసులు**



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా నియామకం అయ్యిన వలపిశెట్టి లక్ష్మిరాజ%శీ% గుప్త, దోమకొండ శ్రీనివాస్ గుప్త గార్లు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ను సన్మానించారు. నియమం చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలని ఇంటర్ బోర్డు పర్యవేక్షణ అధికారి తనిఖీ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలని గురు వారం రోజున తెలంగాణ ఇంటర్ బోర్డ్ పర్యవేక్షణ అధికారి అయినా కే.వసుంధర దేవి సందర్శించారు ఈ సందర్భంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించి విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలు మరియు సోషల్ మీడియా కి బానిస కాకుండా ప్రతిరోజు ప్రణాళికబద్ధంగా చదువుకొని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు అలాగే అధ్యాపకులకు కూడా సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని అలాగే ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శరత్ కుమార్ అధ్యాపకులు ఆర్ శేఖర్ జయ భారత రెడ్డి మహేందర్ దేవయ్య యు. రవీందర్ గోపి సంతోష్ అంజయ్య మహేందర్ రెడ్డి అశోక్ ఎం శ్రీనివాస రావు లత మంగమ్మ అరుణ స్వప్న జ్యోతి దీపిక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి ద్వితీయవర్ధంతి

### ఉప్పుల కాంతారెడ్డి సేవలు మరువలేనిది డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 09

మునగాల:మండలకేంద్రానికి చెందిన సిపిఐ (ఎం)సీనియర్ నాయకులు కామ్రె డ్ వుప్పుల కాంతారెడ్డి, పార్టీ కి అందించిన సేవలు మరువలేనివ ని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్,పార్టీశాఖకార్యదర్శి కిన్నెర వెంకన్న,కొనియాడారు,గురువారం పార్టీకార్యాలయంలో కాంతారెడ్డి ద్వితీయ వర్ధంతిని ర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ, అతివాద మిత వాద ముఠా దోరణలను ఎదిరించి అనేక నిర్బంధా లను తట్టుకుని సిపిఎం పార్టీని కంటికి రెప్పలా కా పాడిన నాయకులుహోకాంతారెడ్డి, అని కొనియాడారు.బాల్యం నుండే కాంతారెడ్డి పోరాటమార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు.చిన్న నాడే బాలల సంఘాల్లో చేరి విప్ల వ రాజకీయాల్లో ఓనమాలు దిద్దు కున్నారని గుర్తు చేశారు.ఏడు ద శాబ్దాల పాటు విరామం ఎరగని పోరాటయోధు డుగా ప్రజల మ ధ్యన నిలిచారని తెలిపారు.మున గాల పరగణా లోని జగన్నాధపు రం గ్రామంలో, కేశబోయినహో ముత్త య్య దగ్గర విద్యనభ్యసించి విప్లవ రాజకీయాలకు ఆకర్షితులై య్యారని తెలిపారు.సిపిఐ(ఎం) కోదాడ డివిజన్ కార్యదర్శిగా,జి ల్లారైతుసంఘంనాయకుడిగా ,1970 నుంచి 80 వరకు మునగా ల గ్రామపంచాయితీసర్పంచ్ గా పదిసంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్గా,45 సంవత్సరాలు మున గాల లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా,హు జూర్ నగర్ ఎల్.ఎం.బి బ్యాంక్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వ హించారని గుర్తుచేశారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.అం తకు ముందు కాంతారెడ్డి చిత్రప టానికి పూలమాలలువేసి నివా ళులర్పించారు.ఈకార్యక్రమంలో లపంగి గోపాలం,ఇటికాల వెంకన్న , లంజపల్లి వెంకులు,డివైఎఫ్ఐ నాయకులు సైదులు,మండవ ప్ర శాంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా అమ్మవారికి పంచామృత అభిషేకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా గురువారం ,సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా అమ్మవారి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 25వ పాసుర పఠనం తాత్పర్య అర్థముతదుపరి ఆరగింపు మంగళా శాసనము. తీర్థ ప్రసాదా వినియోగం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి యం పి. లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, యరగాని పూర్ణ, సురభి సైదులు, యరగాని గురవయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, లింగయ్య, ముడుంబై లక్ష్మి, పుష్ప. విజయలక్ష్మి, సంధ్యారాణి, విజయ, సరిత, రుక్మిణి, సక్కుబాయమ్మ, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం పూర్తి చేయాలి

### జిల్లా ఉద్యాన అధికారి టి నాగయ్య



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందించే పథకముల లక్ష్యంను పూర్తి చేసేందుకు, అధికారులు, ఆయిల్ పామ్, డ్రిప్ కంపెనీ సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం కలెక్టరెట్ లోని తన ఛాంబర్ లో ఉద్యాన అధికారులు, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ, సిబ్బంది తో ఆయిల్ ఫామ్ సాగు, డ్రిప్ సరఫరా పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతు లు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంది కావున ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో సూర్యాపేట జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన సాగు లక్ష్యం 2500 ఎకరాలు ఉందని అన్నారు. ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను సమానవ్యం చేసుకొని ఈ సంవత్సరం జిల్లాకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం సాధించాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అందించే రాయితిలను రైతులకు వివరించి నీటి వసతి ఉన్న రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేలా చూడాలని సూచించారు. తుంపర, బిందు సేద్యం కొరకు ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని, అందుకు డ్రిప్ కంపెనీ సిబ్బంది త్వరితగతిన డ్రిప్ పరికరాలు సరఫరా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారులు, మహేష్, కట్ట స్వాతి, ప్రదీప్తి, ప్రమిత , సూపరిండెంట్ నరహరి, ఎం ఐ ఇంజనీర్ నరేష్,ఆయిల్ ఫామ్ మేనేజర్ జె హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లు, , వివిధ డ్రిఫ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు మృతి

గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 9:



అప్పుల బాధ తీర్చలేక మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం గట్టుపల్ మండలంలో చోటుచేసుకుంది.. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. గట్టుపల్ మండలం తెరటు పల్లి గ్రామానికి చెందిన గిరి యాదయ్య ( 51) అనే రైతు అప్పుల బాధ తీర్చలేక కుటుంబంలో తరచుగా గొడవలు రావడంతో మనస్థాపానికి గురై బుధవారం మధ్యాహ్న సమయంలో తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పత్తి చేనుకు ఉపయోగించే మోనోక్రోటోపస్ క్రిమిసంహారకమందును సేవించి అపస్మారక స్థితిలో పడిపోయారు. గమనించిన పక్కనే ఉన్న రైతులు కుటుంబ సభ్యులకి తెలియజేయడంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

### గ్రామీణ ఆరోగ్యానికి పెద్దపీట
### పల్లె సీమలను బంగారు పల్లె లుగా తీర్చిదిద్దుతాం
### నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి.
### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





నేరడు గొమ్ము దేవరకొండ నీలగిరి వార్త

ప్రజా ఆరోగ్యానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని పల్లెల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జనాభా ప్రతిపాదికన ప్రతి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్య వైద్యం ఆరోగ్యం మెరుగుపరిచి అభివృద్ధికి కృషి చేయనున్నట్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.
నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నలగొండ పార్లమెంట్ సభ్యులు ఉందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు .గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఉప కేంద్రాలను నిర్మిస్తామన్నారు. కార్పొరే ట్ ఆసుపత్రులకి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నానమని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, తిమ్మా పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప బసవ రెడ్డి, బైరెడ్డి కొం డల్ రెడ్డి గడ్డం వెంకటయ్య, నీలం, ఆంజనేయులు , కుంభం రామకృష్ణ, కుంభం నిరంజన్, కొప్పుల సురేందర్ రెడ్డి, రవి, శేఖర్, అయూమ్, పాషా, పంబాల ముత్యం,డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజి ఎంపీపీ జాని యాదవ్,సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,పాప నాయక్, సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజి ఎంపీటీసీలు వెంకటయ్య,మాజి సర్పంచులు,ప్రజా ప్రతినిధులు , వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, హన్మ నాయక్,మేడం సైదులు, సుభాష్ నాయక్, మకాట్ లాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

### అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్, ఎడిషినల్ యస్పి నాగేశ్వరరావు

నీలగిరి వార్త, సూర్యాపేట:-





ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారా హిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరిం చకుని జిల్లా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరిం చాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీని మెడికల్ కళాశాల కూడలి ఎన్టీఆర్ పార్క్ దగ్గర బైక్ ర్యాలి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు.
రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేం దుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్య కతను తెలియజేస్తూ, సూర్యాపేట టూవిలర్స్ అసోసియేషన్ వారు అందజేసిన హెల్మెట్ లు కలేక్టర్ అందజేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వారిని అభినందించారు. అనంతరం ర్యాలీ ప్రాధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ యస్పి నాగేశ్వరరావు, డిఎస్పి రవి, ఆర్ టిఓ సురేష్ రేడ్డి, ఎంవి ఐ లు యస్ .జయప్రకాష్ రెడ్డి , ఎ.ఆధిత్య ,ఎయమ్ విఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్లో గురువారం రోడ్డు భద్రత మహోత్సవాల కమిటీ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్స వాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధా నాలను రూపొందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్య క్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలలో 75% నుండి 80% డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవ ఎన్నిక



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి 9.

ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్,గుండ్లపల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘ కమిటీ సభ్యులు 12 మంది తెలియజేశారు.గత పాలక కమిటీ గడువు ముగిసినందున సభ్యత్వం తర్వాత అధ్యక్ష కార్యదర్శుల కొరకు షెడ్యూల్ విడుదల చేయడమైనదని, పోటీకి ఎవరూ రానందున ఇద్దరు వ్యక్తులు మాత్రమే అధ్యక్ష కార్యదర్శి పదవులకు నామినేషన్ వేశారని, నిర్ణీత సమ యంలో ఎవరూ నామినేషన్ వేయనందున వచ్చిన ఇద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.అధ్యక్షు లుగా యలమందల జగదీష్,కార్యదర్శిగా గుళ్ళపల్లి శ్రీని వాసరావులను మూడు సంవత్సరాల పాటు అధ్యక్ష కార్యదర్శులు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన యలమందల జగదీష్ మాట్లాడుతూ నేటి నుంచి సంఘ అభివృద్ధికి తోడ్ప డుతూ, సంఘంలో ఏ సభ్యుడికి ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తానని, త్వరలో సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేపిస్తానని తెలియ జేశారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతను అప్పగించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆలేటి వెంకటప్పయ్య, దోమకొండ నాగేశ్వరరావు,సురభి సైదులు, రావులపాటి శ్రీనివాస్, గుండె మెడ గిరి ప్రసాద్, సూత్రపు శ్రీనివాస్, రాము,తుపాకుల కృష్ణయ్య, నాగవల్లి ప్రభాకర్ , రాసామల్ల నరసింహారావు, శ్రీ గాథ శ్రీనివాసరావు, గజ్జల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధుడు రావుల లక్ష్మయ్య ఇకలేరు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన రావుల లక్ష్మయ్య (110) ఇకలేరు.. లక్ష్మయ్య గత కొంత కాలంగా అస్వస్థతకు గురి అయ్యారు. కరోనా వైరస్ పై పోరాడి విజయం సాధించిన లక్ష్మయ్య తన భూమి కబ్జా అవుతుందనే మానసిక వేదనాకు గురి అయ్యారు. ఆర్ కటిక కులానికి చెందిన లక్ష్మయ్యకు ఐదుగురు కూతుర్లు ఉండగా భార్య 2021 లో మృతి చెందింది. తన భూమిలో వ్యవసాయం చేస్తూ ఎలాంటి దురాలవాట్లు లేకుండా పలువురికి ఆదర్శం గా ఉండేవాడు. ప్రతీ రోజు పూజా మందిరంలో కూర్చొని ప్రాణా యామం చేసుకునేవారు. ఆలన్ని జీవన శైలే లక్ష్మయ్యను వందేళ్లు బ్రతికేలా చేశాయి. ఇప్పటి వరకు ప్రాంతంలో లక్ష్మయ్యనే గ్రాండ్ ఓల్డ్ మాన్గా గుర్తింపు పొందారు. అయితే కొంత కాలంగా లక్ష్మయ్య ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటుండగా తన భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఆక్రమించారు.న్యాయ పరంగా గెలిచినా ఆక్రమణకు గురి అయిన భూమిని స్వాధీనం చేసుకోలేకపోయారు. తన కూతుర్ల కోసం కాపాడుకున్న భూమిని కోల్పోతానేమో అనే మనోవేదనకు గురి అవుతూ.. గురువారం తన ఇంట్లోనే తుది శ్వాస వదిలారు. లక్ష్మయ్య మృతి తో కుటుంబంలో, బంధు వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పలువురి నివాళులు.

లక్ష్మయ్య మృతి పట్ల పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ ఆరెకటిక సంఘం అధ్యక్షులు జాతీయ నాయకులు రావుల బాలరాజు, రావుల నవీన్, ప్రవీణ్, రాజు, మహేష్, రాజు, గంగాదర్, నర్సీజీ, శ్రవణ్, సురేష్, రాజు, చిన్ని, గోగికార్ నాగరాజు తదితరులు లక్ష్మయ్య భౌతిక కాయానికి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బాణాపురం విద్యార్థులు



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 9.

హైదరాబాదులో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాలికల క్రికెట్ పోటీలలో పాల్గొనేఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టును స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ పోటీల్లో బాణాపురం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఐషాని శ్రీనిధి స్పందన వేదిత దేవి స్పందన మంచి ప్రతిభను చూపి ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి అభినందనలుతెలిపారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 9:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. ఈ చెక్కులను లబ్దిదారులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందజేశారు. మొత్తం 26మంది లబ్దిదారులకు రూ. 6.69 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి



**ఖమ్మం నీలిగిరివార్త బ్యూరో పాల్వంచ నీలగిరి వార్త బ్యూరో జనవరి 9**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని గురువారం సందర్శించారు. భద్రాచలం ముక్కోటి దర్శనానికి వెళ్తూ మార్గ మధ్యలో పాల్వంచలో ఆగారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మాధురిని ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి, రాష్ట్ర నాయకురాలు విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

## రాముడు దర్శన భాగ్యం సామాన్య ప్రజలకా? లేక వీఐపీలకా?

**అడుగడుగునా భారీ కేడ్లు పెట్టి స్థానిక ప్రజలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం**

**బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్.**



**భద్రాచలం నీలగిరి వార్త:**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలంలో రాముడి భక్తులకు స్థానికంగా ఉండే భక్తుల కంటే వివిఐపి లకు వీఐపీలకే అధికార యంత్రాంగం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని. సామాన్య భక్తులకు. స్థానికంగా భద్రాచలంలో నివాసం ఉండే భక్తులకు శ్రీరాముడి దర్శనం భాగ్యం కల్పించే పరిస్థితి కనపడటంలేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు.అనేక ఏళ్లుగా భద్రాచలంలో అనేక ఉత్సవాలు జరిగాయని ఎటువంటి ఉత్సవాల్లో లేని అతి ఉత్సాహం అధికార యంత్రాంగంలో కనబడుతుందని. భద్రాచలం పట్టణంలో స్థానికంగా నివాసం ఉండే ప్రజలను కూడా గుడి వైపు వెళ్లే విధంగా వీలు లేకుండా అడుగడుగున బారి గేట్లు పెట్టి నిర్బంధానికి గురి చేస్తున్నారని, ప్రజా ప్రతినిధుల సిఫారసు లెటర్స్ ఇచ్చి ప్రజా ప్రతినిధులు వచ్చిన రాకపోయినా వారి పేర్లమీద వారిపాసులు తీసుకుని సామాన్య భక్తుల కంటే ముందుగా వారి అనుచర యంత్రాంగం పాసులు ఉపయోగించుకుంటుందని విమర్శించారు.స్థానికంగా ఉన్న రెవెన్యూ యంత్రాంగం కూడా ప్రజా ప్రతినిధుల సిఫార్సు లెటర్లు తీసుకొని అట్టి ప్రజా ప్రతినిధులు వస్తున్నారా లేదా తెలుసుకొని పాసులు మంజూరు చేయాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వారికి అధికార యంత్రాంగ%శీ% ఇస్తున్న ఫోటో కాల్ వల్ల స్థానిక ప్రజలకు దర్శన భాగ్యం కలగటంలేదని దైవ దర్శనం ముందు అందరూ సమానమని సంకేతాన్ని అధికార యంత్రాంగం గుర్తించుకోవాలని అన్నారు...

# గోదావరి జలాలతో సస్యశ్యామలం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**రాబోయే సంవత్సర కాలంలో సత్తుపల్లి, వైరా కు గోదావరి జలాలు**

**రైతు అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు**

**రాబోయే ఖరీఫ్ పంట నుంచి పంటల భీమా పథకం అమలు**

**తల్లాడ మండలం నూతనకల్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 9:**
గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధా న్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాంలు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్య మంత్రి మాట ఇచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరం లో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలి పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్య లు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమాపథకాన్నిరూపొందిస్తున్నామని అన్నారు.
రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు



కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు.సీతారామ ఎత్తిపోతల పథకం లో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలి పారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతు లను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖిల్లా పైకి వెళ్లే రోప్ వే మార్గం, జాఫర్ బావి పునరుద్ధరణ పనులు, సుందరీకరణ చేసే ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్**

**ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరోజనవరి 9:**





ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే, జాఫర్ బావి అభివృద్ధితో ఖమ్మం పర్యాటక ప్రాంతంగా మారుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు, పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు కలెక్టర్ ఖిల్లా మెట్ల మార్గం ద్వారా అధికారులతో కలిసి ఖిల్లా పైకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే మార్గం, ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లాకు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై పరిసరాలను తిరిగి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ డా. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖిల్లాపై పర్యాటకు లకు ఆహ్లాదం కలిగే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంత్రుల ఆదేశాల మేరకు ప్రజలకు అనుకూలంగా, ఖిల్లాకు పూర్వ వైభవం వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. సందర్శకులు ఖిల్లాకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలగకుండా వచ్చేలా ఏర్పాట్లతో పాటు ప్రత్యేక హంగులతో లైటింగ్, అనువైన పార్కింగ్ పనులు ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలోహకెలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అర్బన్ తహసీల్దారు రవికుమార్, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**



**ఖమ్మం నీలిగిని వార్త బ్యూరో జనవరి 9**
ఖమ్మం జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యత గల ఉపాధ్యాయులను తయారు చేసి సమాజానికి అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
గురువారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడవ డివిజన్ టేకులపల్లిలో పర్యటించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి డైట్ అడ్మినిస్ట్రేటివ్ భవన ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 70 సంవత్సరాలలో అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో విద్యను అభివృద్ధి చేయలేక పోయామని అన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని, దీనివల్ల అద్భుతమైన మార్పులు సాధ్యమవుతాయని మంత్రి తెలిపారు. జీవితంలో ఎదిగి ఒక స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి ఏదో ఒక దశలో ఒక ఉపాధ్యాయుడు మార్గం చూపే ఉంటారని మంత్రి అన్నారు. మనం ప్రస్తుతం మంత్రులుగా, ఉన్నతాధికారులుగా ఉండటానికి మన గురువులు మూలమని అన్నారు. ప్రస్తుత డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప టీచర్లుగా తయారు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఖమ్మం డైట్ కళాశాల వద్ద ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అనేక వసతులు ఉంటాయని, వీటిని ఉపయోగించుకోవాలని, డైట్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని, ఇక్కడ మౌళిక వసతులను వీలైనంత త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, డైట్ కళాశాల నుంచి సమాజానికి నాణ్యమైన ఉపాధ్యాయులు బయటికి రావాలని, భవిష్యత్తు తరాల పిల్లలను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ. సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న నాయిబ్రాహ్మణ నాయకులు





**ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో జనవరి 9**
తెలంగాణ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గార్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు ఈ సందర్భంగా వారిని పార్టీలోకి సరంగా ఆహ్వానించి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గారు,నగర కాంగ్రెసు కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పొట్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ దుబ్బకుల వెంకటప్పయ్య గారిని నాయిబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది ఇది తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసినారు.. అందరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్ లు పాల్గొన్నారు. అదే విధంగా ఈ క్రింది నాయి బ్రాహ్మణ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకొని కాంగ్రెసు తీర్థం పుచ్చుకున్నారు యం. హరి, జే. రామారావు, ఆవుదుర్తి శేఖర్, యం.రమేష్, యం.రిషి, యం.రాజేష్, యం.సరోజ, జీ. లోకేష్, జీ, మల్లిక, ఆర్.చరణ్, వెళ్ళమండల్ పద్మ, దినకొండ స్వప్న, తురక హేమ, జంపాల నాగశ్రీ, బలబతుల పార్వతమ్మ, జంపాల సుధాకర్, నరసమ్మ, దాడిగల ఉపేంద్రమ్మ, వి. చంద్రవెంకటేశ్వరరావు, ఏన్కూరు మండలం దుబ్బాకుల వెంకటప్పయ్య, కొనిజర్ల మండలం గుడివిడ వెంకటేశ్వర్లు, చింతకాని మండలం సూత్రపు రాంబాబు, వైరా మండలం కేతవరపు నారాయణ, వివిధ మండలాల కార్యదర్శులు ఖమ్మం అర్బన్ జంపాల రామకృష్ణ, కూసుమంచి ఆళ్లగడప నాగభూషణం, తుముల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు...